స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 42 | బుధవారం, 1 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 42 | WEDNESDAY, JULY 1, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

• మనం అభివృద్ధి చెందడమే కాదు.. • వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి • గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

2

## పదవులు ఎవరికీ

# శాశ్వతం కాదు



• ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు • పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు • ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం • రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం • రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం • బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం • కెసిఆర్ హాయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు • కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు • మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేవి ఉండదు • రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు • శిల్పకళావేదిక సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్, జూన్ 30 (వార్త వేదిక సూర్య): పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచివాడనిపించుకోవడమే ముఖ్యమన్నారు. నేను అబద్దాలు చెప్పను, చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని ఫాంహౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు మిగతా 2లో..






## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా

# తెలంగాణ

• హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్‌కు దిశానిర్దేశం • గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం • వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం... • కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్ • అత్యాధునిక యుద్ధ విమానాల్లో 'మేడ్ ఇన్ తెలంగాణ' • మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్'2026 అంతర్జాతీయ ఏరోస్పేస్/డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణెలి కొత్త చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో టైర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, మిగతా 2లో..





## రైతుల సమస్యలు

# తెలిసిన వాళ్లం..

• అందుకే వారికి అండగా నిలుస్తున్నాం • కట్టుకథలు చెబుతున్న వారిని నమ్మకండి • రైతులకు డిప్యూటీ సిఎం భట్టి పిలుపు

హైదరాబాద్, జూన్ 30 (వార్త వేదిక సూర్య): తమ ప్రభుత్వానికి రైతుల కష్టాలు, వారి పంట కొనుగోలు సమస్యలు పూర్తిగా తెలుసని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకే రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేశామని, అన్నదాతలకు పూర్తి భరోసా కల్పించేందుకే ఈ నిధులను విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. మిగతా 2లో..

## రాష్టాన్ని అన్నిరంగాల్లో విధ్వంసం చేసిన

# బిఆర్ఎస్

• రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం • వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శ

2 లో..

## ఢిల్లీ దర్బార్‌కు

# ఆర్ఆర్ ట్యాక్స్

• కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలంగాణ ఓ ఏటీఎం • బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏం తేడా లేదు • బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ

2 లో..



## ఖనిజ నిల్వలపై

# మినరల్ మ్యాపింగ్

• ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి • మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం • టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ • గనుల శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి, జూన్ 30 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా మిగతా 2లో..



## అడుగడుగునా రైతులకు

# కాంగ్రెస్ మోసం

• పాలమూరు పరువు తీసేలా రేవంత్ వ్యవహారం • బోనస్ హామీలు బోగస్‌గా మారాయి • జడ్చర్ల సభలో మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు

మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అడుగడుగునా రైతులను మోసం చేస్తూనే ఉందని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, ఆయన మాట్లాడే తీరు పాలమూరు జిల్లా పరువు తీసేలా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ నిర్వహిస్తున్నది ఆశీర్వాద మిగతా 2లో..

# యాదగిరిగుట్టలో తిరుమల మోడల్

• గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలపై టిటిడి విధానంపై అధ్యయనం • హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్‌కు మార్కెట్ ధర ప్రకారం భూమి కేటాయింపు • భూమిపై శాశ్వ యాజమాన్య హక్కులు ఆలయ బోర్డు వద్దే ఉండాలి • అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్, జూన్ 30 (వార్త వేదిక సూర్య): స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారు లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సవిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు మిగతా 2లో..

## అమెరికాలో పుట్టిన ప్రతి ఒక్కరూ

# దేశ పౌరులే.



• జన్మతః పౌరసత్వం పరిమితం చేయాలన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆ దేశ సుప్రీంకోర్టులో చుక్కెదురు • పౌరసత్వ హక్కును కొనసాగించాల్సిందేనని అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు • ధర్మాసనంలోని మెజార్టీ సభ్యులు మద్దతు

2 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం 1 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 42
Follow:

## ఢిల్లీ దర్బార్‌కు ఆర్‌ఆర్ ట్యాక్స్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి ఢిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆరఎస్ కలిసే ఉన్నాయి.

## అమెరికాలో పుట్టిన ప్రతి ఒక్కరూ దేశ పౌరులే

న్యూయార్క్, జూన్ 30: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అమెరికా సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌ను అమెరికా సుప్రీంకోర్టు సమర్థించింది. అమెరికాలో అక్రమంగా లేదా తాత్కాలిక ప్రాతిపదికన నివసిస్తున్న తల్లిదండ్రులకు పుట్టే పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరిస్తూ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అమెరికా గడ్డపై జన్మించిన దాదాపు ప్రతి ఒక్కరికీ అమెరికన్ పౌరసత్వ హక్కును కొనసాగించేలా 6‘3 మెజారిటీతో తీర్పు వెలువరించింది. అంతకుముందు, పౌరసత్వంపై ట్రంప్ విధించిన ఈ పరిమితులను అమెరికాలోని పలు కిందిస్థాయి కోర్టులు కొట్టేశాయి. ట్రంప్ ఉత్తర్వుల అమలును నిలిపివేశాయి. వీటిని సవాలు చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. గత కొన్ని నెలల నుంచి సుప్రీంకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ జరుగుతోంది. మంగళవారం జరిగిన విచారణలో కింది కోర్టుల తీర్పులతో ఏకీభవించిన సుప్రీంకోర్టు మెజారిటీ ధర్మాసనం.. ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమని తేల్చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ నేతృత్వంలోని బెంచ్ ట్రంప్ ఉత్తర్వులను కొట్టేసింది.

## అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ మోసం

(మొదటి పేజీ తరువాయి)

సభ కాదని, అది ముమ్మాటికీ రైతు వంచన సభేనని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. జడ్చర్లలో నిర్వహించిన ఎసఐఆర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సమయాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగులను సభలో ప్రదర్శించిన హరీష్ రావు.. సీఎం అనుచిత వ్యాఖ్యల వల్ల ముఖ్యమంత్రి కుర్చీ విలువ కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ ఎలాంటి హామీలు ఇవ్వకపోయినా, ప్రజలకు ఏం కావాలో ముందే గుర్తించి పనులు చేసేవారని హరీష్ రావు గుర్తుచేశా రు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగా నికి ఇచ్చిన బోనస్ హామీ అంతా ఒక బోగస్ వ్యవహారంగా మారిపోయిందని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు తీరుపై కూడా హరీష్ రావు చమత్కరించారు. జిల్లా మంత్రిగా ఉన్న జూపల్లి అసలు ఏం మాట్లాడుతాడో, ఎందుకు మాట్లాడుతాడో ఆయనకే అర్థం కాదంటూ ఎద్దేవా చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోవడంలో జిల్లా మంత్రులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని, కాంగ్రెస్ మార్క్ మోసపూరిత పాలనపై రైతాంగం తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని హరీష్ రావు హెచ్చరించారు. జడ్చర్ల నియోజకవర్గ బీఆరఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్‌లో రైతుల ఆశీర్వాద సభ విటింగ్ పెట్టిండు. నా దృష్టిలో రైతులను అడుగడుగున వంచించినవ్ కదా.. అది రైతు ఆశీర్వాద సభ కాదు.. రైతు వంచన సభ అని పెట్టుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15 వేలు రైతు బంధు ఇస్తామని హామీనిచ్చిరు.. కానీ ఇచ్చిందెంత రూ.12 వేలు.. అవి కూడా ఒక పంట మొత్తానికే 9వేలు ఎగ్గొట్టిండు. ఒక పంట 3 ఎకరాలే ఇచ్చాడు. ఇంకో పంట 2 ఎకరాల వరకే ఇచ్చాడు.. వాళ్లిచ్చిన ప్రకారం లెక్క తీస్తే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధుపై రూ.29300 కోట్లు రైతు బంధు పేరిట రైతులకు బాకీ పడిందన్నారు.

# పదవులు ఎవరికీ శాశ్వతం కాదు



(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూ ర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానిం చారు. ఆయన అన్నీ వికే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసురుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లో సారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేవి లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడు కున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. 30 నెలల్లో రైతు సంక్షే మం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 19మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడి నప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆరఎస్ పాలనలో రూ.8 లక్షల 11వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో ఇచ్చారని బీఆరఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మిల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆరఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆరఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి విపప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి వికు 15 ఏళ్లు పట్టింది. కానీ ఇక్కడికి విరా వచ్చేది? ఇక్కడ మావాళ్లు ఉన్నారు, దంచి కొడతారు' అంటూ తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని హెచ్చరించారు. బీఆరఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దిగిపోవడానికి ఇది నీ అయ్యా జాగీరా? మేము వికేం బానిసలం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులను వరి వేసుకుంటే ఉరే అన్న కేసీఆర్, ఆయన మాత్రం ఫార్మ్‌హౌస్‌లో వడ్లు పండించి ఏకంగా 4200 క్వింటాళ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలినా.. ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. బోరు కింద పంటలు పండినా కాళేశ్వరం మహిమ అంటూ ప్రజలను మోసం చేశారని చెప్పారు. కేసీఆర్ ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మడెకరాల భూమి ఇచ్చారా? ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారు? పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఊరూరికి బెల్ట్ షాప్ తెచ్చి తాగుడు కల్చర్ నేర్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే చేసేదేవి ఉండదు. వరి వేస్తే ఉరే అని బెదిరించి రైతుల పంటను కొనలేదు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ అన్నారు.. వేశారా?ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆయన చెప్పారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చాం. మహిళలకు ఉచిత ప్రయాణం ఇస్తున్నామని ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారు. మహిళలతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి యజమానులుగా చేశాం. రెండేళ్లలోనే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి తక్కువ వర్షాలు పడ్డాయి. రైతుల వరిసాగు తగ్గించి మెట్ట పంటలు వేసుకోవాలి. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అనుకునేలా చేస్తున్నాం. 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9వేల కోట్లు వేస్తాం. ఒక్కో సమస్యను చక్కబెట్టుకుంటూ సంక్షేమం కొనసాగిస్తున్నాం. సాగు పనులు మొదలయ్యే నాటికే రైతుభరోసా అందిస్తున్నాం. 2023లో సీఎస్ వంటి ఐఏఎస్ అధికారులకే 1న జీతాలు ఇవ్వలేని పరిస్థితి. కొన్నేళ్లుగా వాయిదాల పద్ధతిలో వస్తున్నాయని అధికారులు చెప్పారు. బడి పిల్లల తిండి బిల్లులు కూడా రూ.వేల కోట్ల బకాయిలు పెట్టారు. సర్పంచ్‌ల బిల్లులు రూ.వేలకోట్లు పెండింగ్ పెడితే.. వారు ఇప్పుడు ధర్నాలు చేశారు. బిల్లులు పెండింగ్ పెట్టింది కేసీఆర్.. ఆ బద్నాం మోసింది నేను. కేసీఆర్ చేసిన అప్పులతో ఢిల్లీలో కూడా పరువు పోయే పరిస్థితి వచ్చింది' అని అన్నారు.

## రైతుల సమస్యలు తెలిసిన వాళ్లం

(మొదటి పేజీ తరువాయి)

రైతు భరోసా ఇచ్చి తీరుతామని, తాము అబద్దాలు చెప్పి పొద్దు గడుపుకునే రకం కాదని హితవు పలికారు. శిల్పకళావేదికలో అట్టహాసంగా నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకునే నేతల మాటలు నమ్మవద్దన్నారు. కేటిఆర్, హరీష్ రావుల తీరుపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంపై పడి వీరిద్దరూ కట్టుకథలు అల్లుతూ తిరుగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, ఇప్పుడు కాంగ్రెస్ పెట్టేది ఆశీర్వాద సభ కాదు క్షమాపణ సభ అనడం చూస్తుంటే.. అసలు ఆయన పదేళ్లు మంత్రిగా ఎలా పనిచేశాడో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రాన్ని దారుణంగా దోపిడీ చేసి, ఇప్పుడు ఏవి తెలియనట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పులు చేసి రైతులకు ఏం చేసిందో తాము లెక్కలు తీశామని, వారు పదేళ్ల పాలనలో కేవలం 2 లక్షల 88 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి దాన్ని పెద్ద గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నర కాలంలోనే ఏకంగా 1 లక్ష 56 వేల కోట్లు ఖర్చు చేశామని, అయితే తాము చేసిన పనులను సరిగ్గా చెప్పుకోలేకపోతున్నామని భట్టి విక్రమార్క అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తాము ఇప్పుడు అసలు, వడ్డీలు కడుతున్నామని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పుల కోసం ప్రస్తుతం తమ ప్రభుత్వం 2 లక్షల 8 వేల కోట్ల రూపాయలను కేవలం అప్పులు కట్టడానికే ఉపయోగిస్తోందని వెల్లడించారు. ఒకవేళ కేసీఆర్ ఆనాడు అప్పులు చేయకుండా ఉండి ఉంటే, ఈ 2 లక్షల 8 వేల కోట్లను నేరుగా రైతుల కోసమే ఖర్చు చేసేవాళ్లం కదా? అని ప్రశ్నించారు. బీఆరఎస్ నేతలు నోటికి వచ్చినట్లు తిడుతున్నా భరిస్తూ, వారు తెచ్చిన అప్పులు కడుతూనే రైతులకు తాము డబుల్ సాయం అందిస్తున్నామని భట్టి పేర్కొన్నారు. రైతులు పండించిన పంట వారి కుటుంబాలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్తూ.. నిత్యం తప్పుడు ప్రచారాలు చేసే ఇలాంటి నాయకుల పట్ల రైతాంగం జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

## రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో విధ్వంసం చేసిన బిఆర్‌ఎస్

హైదరాబాద్, జూన్ 30 (వార్త వేదిక సూర్య):



గత బీఆరఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో విధ్వంసం చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. హైదరాబాద్‌లో జరిగిన రైతు భరోసా సభలో మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేశామని మంత్రి తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లకు పైగా జమ చేసినట్లు వెల్లడించారు. గత బీఆరఎస్ ప్రభుత్వం రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు సమస్యలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 'కేసీఆర్ ఒక్క రైతుబంధు ఇచ్చి.. అన్నీ బంద్ చేశారు' అంటూ మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు అందించే పలు వ్యవసాయ పథకాలను కూడా అప్పటి ప్రభుత్వం అమలు చేయకుండా నిలిపివేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రస్తుతం ధాన్యం ఉత్పత్తి, ధాన్యం సేకరణలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ఆయిల్‌పామ్ సాగులో కూడా తెలంగాణను దేశంలో నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు ఎరువుల పంపిణీ, వ్యవసాయ సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యరియా యాప్ మంచి ఫలితాలు ఇస్తోందని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే తరహా యాప్‌ను తీసుకొస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

- మనం అభివృద్ధి చెందడమే కాదు.. వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి
- గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

విశాఖపట్నం, జూన్ 30 (వార్త వేదిక సూర్య):



దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'విరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో వి వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో తిరుమల మోడల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మఠాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశర చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్‘ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు గడువు విధించారు

## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగం లో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తన కు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు. 'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయా న్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తు న్నాయి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవ సరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగా లు, ఎఫ్?16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆరఓ వ్యవస్థలు నేడు తెలం గాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది' అని పేర్కొన్నారు. స్పెయిన్, కెనడాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నా రు. ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరో మార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎసఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్‘అండ్‘ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలో నే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయ ని చెప్పారు. డీఆరడీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరి శోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దా లుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని వెల్లడించారు.

## ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు ప్రక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు. రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్లు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా తదితరులున్నారు.




## భువన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### బిల్డింగ్ అండ్ అదర్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు

యాదాద్రి భువనగిరి జూన్ 30 వార్తా వేదిక సూర్య




రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉండాలని పూర్తిగా వాళ్ళ సంక్షేమాన్ని మరిచిందని అనేక పోరాటాల ఫలితంగా ఏర్పడిన సంక్షేమ బోర్డు ద్వారా లబ్ధి పొందుతున్న కార్మికులు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ బోర్డు నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల ద్వారా జమ చేస్తున్న డబ్బులు వేలాది కోట్ల రూపాయలు రాష్ట్ర అభివృద్ధి కోసం ఆ డబ్బులను ఖర్చు చేస్తుందని ఇన్సూరెన్స్ పేరుతో రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ కంపెనీలో అప్పచెప్పుతున్నదని ఏళ్ల అనేక పోరాటాలు చేసి తెచ్చుకున్న సంక్షేమ బోర్డును నిర్లక్ష్యం చేస్తున్నదని అనేక పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కారం చేయడం లేదని ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రభుత్వం ఆధీనంలో జరుగుతున్న ప్రాజెక్టులు బిల్డింగులు రోడ్డు నిర్మాణంలో ఒక శాతం కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించాలని కార్మిక సమస్యలు పరిష్కరించి సంక్షేమాన్ని పథకాల అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మన్నె రాజు కొత్తపెల్లి వెంకటేష్ ఎండి గౌస్ బాల్రాజ్ కార్మికులు పాల్గొన్నారు.

## 16 20 వార్డుల మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

చౌటుప్పల్ జూన్ 30 వార్తా వేదిక సూర్య



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బంగారుగడ్డ రోడ్డులో ఉన్న షాదీఖానాలో 16 వార్డు, 20 వార్డు మహిళా సంఘాల సభ్యులకు మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు మరియు 20వ వార్డు కౌన్సిలర్ అహ్మద్ అన్నూబాయ్ మరియు కోఆప్షన్ సభ్యులు ఎండి బాబా షరీఫ్ మరియు షాది ఖానా చైర్మన్ ఎస్కె కరీం మాజీ షాది ఖానా చైర్మన్ మహమ్మద్ ఎజాజ్ పాషా మరియు 16వ వార్డు అధ్యక్షులు ఆవుల యేసు మరియు మున్సిపల్ అధికారులు పవన్ మరియు రాజు 16 వ వార్డు మహిళా సభ్యురాలు రమాదేవి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జులై 4న మిడ్జిల్ మండలానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

### - ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జూన్ 30, (వార్తా వేదిక సూర్య )



మిడ్జిల్ మండల కేంద్రంలో జులై నాలుగో తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ విజయవంతం కావడానికి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి వారి చేతుల మీదుగా ఆవిష్కరణకు సిద్ధం చేస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు మాజీ మంత్రి ద్యపా గోపాల్ రెడ్డి విగ్రహాల ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ప్రజల సౌకర్యార్థం నిర్మించనున్న నూతన బస్ షెల్టర్కు ప్రతిపాదించిన స్థలాన్ని సందర్శించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వేదిక, ప్రజల సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మంచిరేవుల ప్రజా భవన్లో 14,000 ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరై మహిళలకు తన చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఎస్ఐఆర్ను సద్వినియోగం చేసుకోవాలి: బొడ్డు ఓంప్రకాశ్

రాజేంద్రనగర్, జూన్ 30 (వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్లో నేడు ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు ఓంప్రకాశ్ పాల్గొని, ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని, అవసరమైన మార్పులు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కనిపించే దేవుడు... వైద్యుడు! ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుందాం...

"కనిపించని దేవుడికంటే కనిపించే వైద్యుడే మిన్న" అనే నానుడి అనుభవాల నుంచి పుట్టిన సత్యం. రోగం రాని మనిషి ఉండడు. జీవితంలో ఎప్పుడో ఒకసారి ప్రతి ఒక్కరూ వైద్యుడి గుమ్మం తట్టాల్సిందే. ఆపదలో దేవుడిని ప్రార్థించినా, చివరకు ప్రాణాలపై భరోసా పెట్టేది వైద్యుడిపైనే. ఆయన నాడి పట్టి పరీక్షించే క్షణం నుంచే రోగిలో ఆశ చిగురిస్తుంది. అందుకే సమాజం వైద్యుణ్ని కనిపించే దేవుడిగా గౌరవిస్తోంది.

వైద్య శాస్త్రం నేడు అద్భుతమైన ప్రగతిని సాధించింది. మెదడు నుంచి గుండె వరకు, శిశువుల నుంచి వృద్ధుల వరకు సంక్లిష్టమైన వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స అందుతోంది. గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాల మార్పిడి విజయవంతంగా నిర్వహిస్తూ, మరణం అంచుల వరకు వెళ్లిన ప్రాణాలను సైతం తిరిగి నిలబెడుతోంది. ఈ అద్భుతాల వెనుక వైద్యుల విజ్ఞానం, నైపుణ్యం, నిరంతర పరిశోధన, సేవా తపన ఉన్నాయి. అందుకే వైద్య వృత్తిని ఈ సమాజం అత్యంత పవిత్రమైన సేవగా భావిస్తోంది.

అయితే ఈ పవిత్రమైన వృత్తిని వేలాది మంది వైద్యులు సేవా ధర్మంతో నిలబెడుతుంటే, కొద్దిమంది అధిక లాభాపేక్షతో దాని గౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. తులసివనంలో గంజాయి మొక్కలు ఉన్నంత మాత్రాన తులసి పవిత్రత తగ్గనట్లే, కొందరి చర్యలతో మొత్తం వైద్య సమాజాన్ని తప్పుబట్టలేం. సేవాభావంతో ప్రాణాలను కాపాడుతున్న వైద్య నారాయణులకు వందనం తెలియజేస్తూనే, వైద్య వృత్తి పవిత్రతను పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తు చేసే సందర్భమే ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం

**ప్రాణాలకు భరోసా**

వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు. అది ప్రాణాలను కాపాడే బాధ్యత. ఒక శిశువు తొలి ఏడుపు నుంచి చివరి శ్వాస వరకు మనిషి జీవిత ప్రయాణంలో వైద్యుడు విడదీయరాని భాగస్వామి. చిన్న జ్వరం నుంచి క్లిష్టమైన క్యాన్సర్ చికిత్స వరకు, గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల మార్పిడి నుంచి మెదడు శస్త్రచికిత్సల వరకు వైద్య శాస్త్రం అద్భుత విజయాలను నమోదు చేసింది. ఒకప్పుడు అసాధ్యంగా భావించిన ఎన్నో చికిత్సలు నేడు సాధ్యమవుతున్నాయి. ఈ విజయాల వెనుక వైద్యుల విజ్ఞానం, పరిశోధన, అనుభవం, సేవా తపన, నిరంతర శ్రమ ఉన్నాయి. అందుకే వైద్య వృత్తిని అత్యంత పవిత్రమైన సేవగా సమాజం భావిస్తోంది.

ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకునే జాతీయ వైద్యుల దినోత్సవం కూడా ఈ గొప్ప సేవకు దేశం తెలిపే గౌరవ సూచకం. భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి ఒకే రోజున రావడం విశేషం. ప్రజారోగ్యానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ రోజును వైద్యులకు అంకితం చేశారు. ఇది కేవలం ఒక వేడుక కాదు... వైద్య వృత్తి విలువలను గుర్తుచేసుకునే సందర్భం.

**ప్రాణాల కోసం పోరాటం**

వైద్యుడి జీవితం బయటకు కనిపించినంత సులభం కాదు. ఒక విజయవంతమైన శస్త్రచికిత్స వెనుక గంటల తరబడి నిలబడి పనిచేసిన వైద్య బృందం ఉంటుంది. ఒక రోగి ప్రాణాలు నిలిస్తే వైద్యుడు ఆనందిస్తాడు. కాపాడలేకపోతే అతడూ అంతే బాధపడతాడు. తెల్లకోటు వెనుక కూడా భావోద్వేగాలతో నిండిన మనసే ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా సేవలందించడం వైద్యుల నిత్యకృత్యం. వారి జీవితంలో సెలవులు, పండుగలు, వ్యక్తిగత ఆనందాల కంటే రోగి ప్రాణానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.

**కొవిడ్ నేర్పిన పాఠం**

కొవిడ్ మహమ్మారి వైద్యుల సేవా తత్వానికి సజీవ సాక్ష్యంగా నిలిచింది. ప్రజలు ఇళ్లలోనే ఉండగా ఆసుపత్రుల్లో ప్రాణాలను పణంగా పెట్టి నిలబడింది వైద్యులే. కుటుంబాలకు దూరంగా ఉంటూ, తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వేలాది మంది ప్రాణాలను కాపాడారు. విధి నిర్వహణలోనే ఎంతో మంది వైద్యులు ప్రాణాలు కోల్పోయారు. ఆ త్యాగాలు వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. వైద్య వృత్తి అంటే సేవ, త్యాగం, అంకితభావమనే విషయాన్ని కరోనా ప్రపంచానికి మరోసారి గుర్తు చేసింది.

**నాణేనికి మరో వైపు**

అయితే వైద్య రంగంలో కొన్ని ఆందోళనకర పరిణామాలను విస్మరించలేం. కొందరు కార్పొరేట్ ఆసుపత్రుల్లో సేవా ధర్మం కంటే లాభాపేక్షకు ప్రాధాన్యం పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవసరం లేని పరీక్షలు, ఖరీదైన మందులు, అధిక ధరల చికిత్సలు, భారీ ఆసుపత్రి బిల్లులు సామాన్యుడిని ఆర్థికంగా కుంగదీస్తున్నాయి. అనారోగ్యం కంటే చికిత్స ఖర్చే ఎక్కువ భయపెడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం బాధాకరం. ఆరోగ్యం కోసం ఆసుపత్రికి వెళ్లిన కుటుంబం అప్పుల భారంతో బయటకు రావడం ఏ సమాజానికీ శుభపరిణామం కాదు.

**పేదవాడికీ వైద్యం**

ఆరోగ్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. అది సంపన్నులకు మాత్రమే పరిమితం కాకూడదు. గ్రామీణ ప్రాంతాల్లో నిపుణుల కొరత, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది, పరికరాల లోపం, మరోవైపు ప్రైవేట్ వైద్యం అధిక వ్యయం... ఈ రెండింటి మధ్య సామాన్యుడు నలిగిపోతున్నాడు. ఆర్థిక పరిస్థితి చికిత్సకు అడ్డంకి కాకూడదు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. ప్రైవేట్ వైద్య రంగంలోనూ పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలను కచ్చితంగా అమలు చేయాలి. నాణ్యమైన వైద్యం అందరికీ అందుబాటులోకి రావాలి.

**తులసివనంలో...**

అయితే కొద్దిమంది వ్యక్తుల చర్యల ఆధారంగా మొత్తం వైద్య సమాజాన్ని తప్పుబట్టడం సరికాదు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది వైద్యులు పల్లెల్లో, గిరిజన ప్రాంతాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అత్యవసర విభాగాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. తులసివనంలో గంజాయి మొక్కలు ఉన్నంత మాత్రాన తులసి పవిత్రత తగ్గదు. అలాగే కొద్దిమంది అత్యాశ మొత్తం వైద్య వృత్తిని నిర్వచించలేదు. ప్రజల విశ్వాసాన్ని నిలబెడుతున్న వైద్యుల సేవలను సమాజం గుర్తించాలి.

**విలువలే పునాది**

వైద్య విద్య కేవలం డిగ్రీ కాదు. అది సమాజం అప్పగించిన బాధ్యత. విజ్ఞానంతో పాటు కరుణ, నిజాయితీ, సేవాభావం, నైతిక విలువలు ప్రతి వైద్యుడి వ్యక్తిత్వంలో భాగం కావాలి. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా రోగికి ధైర్యం చెప్పే మాట, ఆత్మీయతతో చేసే వైద్యం ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు. అదే సమయంలో ప్రభుత్వాలు ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసి వైద్యులకు తగిన సదుపాయాలు, భద్రత, ఆధునిక పరికరాలు కల్పించాలి.

**వైద్య నారాయణులకు వందనం**

జూలై 1ను కేవలం ఒక తేదీగా కాకుండా, ప్రాణాలను కాపాడే మహోన్నత వృత్తికి కృతజ్ఞత తెలిపే రోజుగా భావించాలి. సేవా ధర్మాన్ని నిలబెట్టే వైద్యులు ఈ సమాజానికి గర్వకారణం. అదే సమయంలో వైద్యాన్ని వ్యాపారంగా మార్చే ధోరణికి అడ్డుకట్ట పడాలి. ఎందుకంటే వైద్య వృత్తి బలం ప్రజల విశ్వాసమే. ఆ విశ్వాసాన్ని కాపాడటం వైద్యుల బాధ్యత మాత్రమే కాదు... ప్రభుత్వాలది, ఆసుపత్రులది, సమాజానిదీ.

**రోగికి ఆశను ఇచ్చే చేయి... వైద్యుడిది.**
**ప్రాణాన్ని నిలబెట్టే విజ్ఞానం... వైద్యుడిది.**
**మానవత్వానికి చిరునామా... వైద్యుడే.**



అందుకే కనిపించని దేవుడిని విశ్వసించే ఈ సమాజం... కనిపించే దేవుడిగా వైద్య నారాయణుడికి శిరసు వంచి వందనం చేస్తోంది. వారి సేవాస్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలి. వైద్య వృత్తి పవిత్రత మరింత పరిరక్షించబడాలి. అదే జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు.

**గడగోజు రవీంద్రాచారి.**
**9848772232**
(జులై 1 డాక్టర్ డే సందర్భంగా )

# గురువు ఋణం తీర్చుకున్న శిష్యుడు

**సూర్యాపేట ఎస్పీ కే నరసింహ చేతుల మీదుగా ఉపాధ్యాయుడికి ఘన సత్కారం**

**జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో స్కూల్ అసిస్టెంట్ దోటి రాములు అండాలు గారికి ఆత్మీయ వీడ్కోలు**

**ముఖ్య అతిథిగా సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ పాల్గొనడం విశేషం**

చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మండలం జడ్పీహెచ్ఎస్ చిన్నకొండూరులో స్కూల్ అసిస్టెంట్ (భౌతికశాస్త్రం)గా విశిష్ట సేవలందించిన శ్రీ దోటి రాములు అండాలు గారి ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కే. నరసింహ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, దోటి రాములు అండాలు గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తనకు విద్య నేర్పిన గురువు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే గురువుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. దోటి రాములు అండాలు గారు తమ సుదీర్ఘ సేవా కాలంలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన దోటి రాములు అండాలు గారు మాట్లాడుతూ, తనకు సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని దోటి రాములు అండాలు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు.

# బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేకర్ 52వ జన్మదిన వేడుకలు



**ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం**

నాగర్ కర్నూల్ జూన్ 30 (వార్తా వేదిక సూర్య ):

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రథసారథి, రాష్ట్ర అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్ పేట్ ఇబ్రాం శేఖర్ 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, ఉమ్మడి జిల్లా జోన్ ఇంచార్జ్ లు - పార్టీ సీనియర్ నాయకులు బీసమోళ్ళ యోసేపు, అంతటి నాగన్నలు, పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనీ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీకి చెందిన 15మంది యువ నాయకులు రక్తాన్ని దానం చేశారు. తదనంతరం జిల్లా కేంద్రంలో గల బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఇబ్రాం శేఖర్ గారు దాదాపు రెండున్నర దశాబ్దాలుగా(25 సం.రాలుగా) తెలుగు నేలపై బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారనీ పేర్కొన్నారు. బాలాపూర్ గ్రామంలో సర్పంచ్ గా గెలిచిన, బాలాపూర్ మున్సిపల్ లో కౌన్సిలర్ గా గెలిచినా, కార్పొరేటర్ గా గెలిచి బడంగ్ పేట్ డిప్యూటీ మేయర్ గా పూర్తి 5సం.రాలు పనిచేసిన బిఎస్పీ పార్టీనీ వదిలి పెట్టలేదని గుర్తు చేశారు. ఈ కాలంలో నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే - అధికార పదవుల్లో ఉండే వాళ్ళు అక్కడే ఉంటున్నారనీ కానీ ఇబ్రాం శేఖర్ గారు పార్టీ మారలేదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడుపు నాగేష్, జిల్లా ఈసీ మెంబర్ బాలు,నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ లు కూసునూర్ శ్రీను, బాలనాగులు, అసెంబ్లీ అధ్యక్షులు పరుశరామ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, బిజీనపల్లి, తాడూర్, తిమ్మాజిపేట్ మండలాల అధ్యక్షులు రాంచందర్, ఆంజనేయులు,శంకర్, నాయకులు అర్జున్, ఆంజనేయులు, బాలరాజు, మల్లేష్,రమేష్,విగ్నేష్, భరత్,శివ, విజయ్,బండి మధు,విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,డివిజన్ అధ్యక్షులు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఉదయం మైలార్దేవ్పల్లిలోని తన నివాసంలో రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవ్పల్లి డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సి (ఎం ఆర్ ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. ఇటీవల వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్యం, విద్య, సామాజిక భద్రత వంటి రంగాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, కళ్ళం లక్ష్మారెడ్డి, బస శ్రీనివాస్ నేత, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గుండ్రంపల్లి పాల ఉత్పత్తి సహకార సంఘం అధ్యక్షురాలిగా పోల్ రెడ్డి శైలజ మహేందర్ రెడ్డి

చిట్యాల, వార్తా వేదిక సూర్య

చిట్యాల మండలం గుండ్రంపల్లి పాల ఉత్పత్తి సహకార సంఘం అధ్యక్షురాలిగా బిఆరెస్ పార్టీకి చెందిన పోల్ రెడ్డి శైలజ మహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘము అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మి ప్రసన్న నర్సింహా,బిఆరెస్ రాష్ట్ర నాయకులు రాచకొండ కిష్టయ్య, వార్డ్ మెంబర్ రత్నం నాగరాజు,కోయగూర నర్సింహా, బీమిడి చిన్న వెంకట్ రెడ్డి,గోపగోని నర్సింహా,రెడపాక సురేష్,మహ్మద్ వాజీద్,బోడిగే రవీందర్, బోడిగే సాయి, డైరెక్టర్ లు గోపగోని హేమలత, కంకల పద్మ, రత్నం అండాలు, అచ్చిన అంజమ్మ, కొత్త లింగమ్మ,గోపగోని శెట్టి,రెడిపాక బాబూ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు పాలమూరు ప్రజా సంక్షేమం కోసమే రాజకీయాలు చేస్తా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## ట్రిపుల్ ఐటీలో 65% స్థానిక విద్యార్థులు మహబూబ్ నగర్కు గర్వకారణం

**ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో రికార్డు -- 100% నగరంలో, 94% జిల్లాలో**

**విద్యా విప్లవం వైపు మహబూబ్ నగర్ -- బాసర కంటే మహబూబ్ నగర్ ఐఐఐటీ కటాఫ్ ఎక్కువ**

నాగర్ కర్నూల్ జూన్ 30 (వార్తా వేదిక సూర్య ):




మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అయన మాట్లాడుతూ చిల్లరమల్లర రాజకీయాల కోసం రాజకీయాల్లోకి తాను రాలేదని, కేవలం భవిష్యత్తు మహబూబ్ నగర్ కోసమే రాజకీయాలకు వచ్చానని అన్నారు ఈ సంధర్భంగా మాట్లాడుతూ మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటీ కాలేజీ లో 65శాతం మన ఉమ్మడి మహబూబ్ నగర్ బిడ్డలే ప్రవేశాలు పొందారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం ? 600 కోట్లు మంజూరు చేయించుకొచ్చిన దానికంటే కూడా ఇది తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించిందన్నారు. గత ఏడాది చాలా తక్కువ మంది ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఐఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందారని దానిని దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా మన మహబూబ్ నగర్ బిడ్డలే అధికంగా ఐఐఐటీ కళాశాలలో సీట్లు పొందాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా విద్యార్థులకు క్యూఆర్ కోడ్ తో తయారు చేయించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందించి, శతశాతం కార్యక్రమం ద్వారా సొంత నిధులతో నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా వాలంటీర్లను నియమించడం జరిగిందని, వారు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని ఆయన చెప్పారు. శతశాతం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన విద్యార్థులకు 45 రోజులపాటు ఐఐఐటీ లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అందుకు ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించి, 170 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని ఆయన చెప్పారు. ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో జిల్లా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు పొందేలా ప్రభుత్వ పాఠశాలల్లో యజ్ఞంలా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు అదనపు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. మహబూబ్ నగర్లో 100 శాతం ఫలితాలు నమోదు కాగా, జిల్లాలో అది 94 శాతం మేరకు రావడం ఆనందకరమని, గర్వకారణమని అన్నారు. ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితమని కొనియాడారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
01, జూలై 2026
సంపుటి : 2 సంచిక : 42
Follow:



## ఎస్ఐఆర్--2026 ఫారాలను సక్రమంగా నింపి ఓటు హక్కును కాపాడుకోండి

**- బీజేపీ నేత అడి కె. మహేందర్ పిలుపు**

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బూత్ నంబర్లు 434, 435, 436లో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్--2026లో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు) సంయుక్తంగా ఓటర్లకు ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు అడి కె. మహేందర్ మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని ఎస్ఐఆర్--2026 ఫారాలను సరైన రీతిలో నింపి సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఈ అవకాశాన్ని వినియోగించుకుని సరిదిద్దుకోవాలని తెలిపారు. దేశంలో ప్రతి వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కూడా ఈ ఫారాల ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తప్పుడు వివరాలు ఇవ్వకుండా, అర్హులైన వారందరూ నిజమైన సమాచారంతో ఓటరుగా నమోదు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## లంపి వైరస్ నివారణకు అందరు ముందస్తుగా పశువులకు వ్యాక్సిన్ వేయంచాలి


**సిరిపురం సర్పంచ్ చిటకోరు సంపత్**

లింగాల ఘనపురం జూన్ 30 ( వార్త వేదిక సూర్య )

సిరిపురం గ్రామంలో ముందస్తుగా పశువుల వ్యాధి నివారణకు సిరిపురం సర్పంచ్ చిటకోరు సంపత్ ఆవులకు మరియు దూడలకు లంపి స్కిన్ డిసీస్ రాకుండా టీకాలు ఇంజక్షన్లు కళ్లెం పశువుల దావఖాన డాక్టర్ జితేందర్ గారిచే ఇప్పించడం జరిగింది. ఈ క్యాంపు కార్యక్రమం లో వెటర్నటి డాక్టర్ జితేందర్ వెటర్నటి అసిస్టెంట్ అనిల్ గోపాలమిత్ర సందీప్ వార్డ్ సభ్యులు బంద్రు బీరయ్య,రైతులు, సీత యాకన్నా, బంద్రు జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వనంపల్లి జైపాల్ రెడ్డికి ఘన సన్మానం

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :



మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) కాటేదాన్ ప్రాంతంలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన మున్సిపల్ సంఘం నాలుగో మహాసభలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం టి.ఎల్.ఎం గార్డెన్‌లో ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. నాయకులు, కార్మికులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్, మున్సిపల్ సంఘం అధ్యక్షుడు వై. సాయిలు, కార్యదర్శి ఏ. రాజు, పారిశుధ్య క్షేత్ర సహాయకులు బి. మహేందర్, ప్రకాష్, అలాగే కార్మికులు ఉషారాణి, శ్యామల, రేణుక, కృష్ణ, పెంటయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్--2026 ఫారాల పంపిణీ.. ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: సోమ శ్రీనివాస్ గుప్త

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :



ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో మంగళవారం బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి జీహెచ్ఎంసీ మాజీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్త ఓటర్లకు ఎస్ఐఆర్--2026 ఫారాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్--2026 ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి విధి అని అన్నారు. అలాగే బీఎల్ఓలు, బీఎల్ఏలకు పూర్తి సహకారం అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## 'బాన్సువాడ టు తిరుపతి' మహా సైకిల్ యాత్ర

**-మైలార్‌దేవ్‌పల్లిలో భక్తులకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నేత రమేష్ ముదిరాజ్**

**-యాత్రికులకు తేనీటి పానీయాల పంపిణీ**

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :



సువర్ణభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో, వినయ్ గురుస్వామి, వసంత్ గురుస్వామిల నేతృత్వంలో సంకల్పంతో చేపట్టిన తిరుమల వేంకటేశ్వర స్వామి మహా సైకిల్ యాత్రకు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ఘన స్వాగతం లభించింది. ప్రతి ఏటా బాన్సువాడ నుండి కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వందలాది మంది భక్తులతో మహా పాదయాత్ర నిర్వహించే ఈ ట్రస్ట్, ఈ ఏడాది తిరుమల వైకుంఠ వాసుని దర్శనం కోసం ప్రత్యేకంగా సైకిల్ యాత్రను చేపట్టారు. ఈ నెల 26వ తేదీన బాన్సువాడ నుండి 55 మంది భక్తులతో ఈ మహా సైకిల్ యాత్ర అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ యాత్ర మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి మరియు కాటేదాన్ డివిజన్ల గుండా తిరుపతి వైపు సాగుతుండగా, మార్గమధ్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ తన మిత్ర బృందంతో కలిసి భక్తులను కలుసుకున్నారు. కఠినమైన ఎండలను, శ్రమను లెక్కచేయకుండా భక్తిశ్రద్ధలతో సైకిల్ యాత్ర చేస్తున్న భక్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా యాత్రికులకు తేనీటి పానీయాలను అందించి, వారి ప్రయాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని శ్రీవారిని ప్రార్థించారు. భక్తులను కలిసిన వారిలో స్థానిక ప్రముఖులు, స్వాములు నర్సిరెడ్డి స్వామి, మల్లేష్ స్వామి, అశోక్ కుమార్ స్వామి, రమేష్ రెడ్డి స్వామి, బాబూరావు స్వామి, సత్య రెడ్డి స్వామి, శివకుమార్ స్వామి, కట్ట స్వామి, వీరన్న స్వామి తదితరులు ఉన్నారు.

## జూలై 2తో ముగియనున్న పెన్షన్ లైఫ్ ఆథెంటికేషన్ గడువు

**- అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు**

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారుల కోసం అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో జూలై 1, 2 తేదీలలో ప్రత్యేకంగా లైఫ్ ఆథెంటికేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది అన్నారు. జూలై 2 లైఫ్ ఆథెంటికేషన్ పూర్తి చేసుకోవడానికి చివరి తేదీ కావడంతో, ఇప్పటివరకు ఆథెంటికేషన్ పూర్తి చేయని అర్హులైన పెన్షన్ లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో గడువులోగా అత్తాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు కోరారు. లైఫ్ ఆథెంటికేషన్ పూర్తి చేయని పక్షంలో పెన్షన్ పంపిణీలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున, చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే ఆథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు ప్రతి అర్హులైన పెన్షనర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అంకితభావంతో సేవలందించిన ఉద్యోగినులకు ఆత్మీయ వీడ్కోలు



**- 32 ఏళ్ల సేవలను కొనియాడిన అధికారులు, సహోద్యోగులు**

**- రాణి, యశోదలకు ఘన పదవీ విరమణ సన్మానం**

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్‌లోని వాలంటరీ కార్యాలయంలో 32 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన ఉమెన్ మజ్దూర్ ఉద్యోగినులు రాణి, యశోదల పదవీ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వాలంటరీ డీజీ అనిత, అధికారులు, సహోద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఉద్యోగినులను ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డీజీ అనిత మాట్లాడుతూ, రాణి, యశోదలు తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో విధి నిర్వహణలో అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణతో సేవలందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉన్నతా ధికారులు, తోటి సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం వారి సేవలను గుర్తిస్తూ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, సహోద్యోగులు రాణి, యశోదల భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన అకేం రాఘవేందర్ యాదవ్

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :



మధుబాన్ కాలనీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ --2026 కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అకేం రాఘవేందర్ యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలను కలిసి ఫారాల పంపిణీ, స్వీకరణ, పరిశీలన ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం సక్రమంగా నిర్వహించేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అకేం రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి అర్హ ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఎస్ఐఆర్ ఫారాలను సకాలంలో నింపి సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన పత్రాలను జత చేసి ఫారాలను సమర్పించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

## హిందువుల మనోభావాలను కించపర్చద్దు



**బిజెపి యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

కూకట్ పల్లి, జూన్ 30 (వార్త వేదిక సూర్య) :

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి గాజుల రామారం వెళ్ళే ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎల్లమ్మబండ చౌరస్తాలో ఉన్న హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడను కూల్చడానికి అధికారులు మార్క్ వేసిన సందర్భంగా హిందూ సంఘాల ఆద్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు కమలాకర్ రెడ్డి నేతృత్వంలో హనుమాన్ టెంపుల్ ముందు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బిజెపి యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి పాల్గొని టెంపుల్ గోడను కూల్చే ఆలోచనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు ధనవంతుల ఇండ్లు ఉన్నచోట ఎనబై ఫీట్లు నిరుపేదల నివాసాల వద్ద వంద ఫీట్ల రోడ్డు వెయ్యడం సరైనది కాదు అన్నారు. ఒక వర్గానికి తల్లి ప్రేమ చూపించి మరొక వర్గానికి సవితి ప్రేమ చూపించి హనుమాన్ టెంపుల్ గోడను కూల్చేయడం హిందువుల మనోభావాలను కించపర్చినట్టే అన్నారు. ఎమ్మెల్యే కావాలని కక్షతోటి టెంపుల్ గోడను కూల్చడంలో ఆంతర్యమేమిటో హిందువులకు చెప్పాలి అని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయాన్నే వెనుకకు తీసుకొని దేవాలయాన్ని కాపాడాలి అన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాలని బిజెపి రాష్ట్ర నాయకులు కేశవ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, దుర్గ ప్రసాద్, కృష్ణం రాజు, నరసింహ చారి, రాజు, వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, తిరునగరి శ్రీనివాస్, రమేష్, సంతోష్, ప్రవీణ్, రాహుల్, నరసింహ, శ్రీను, భరత్, బాలు, అంజి,మురళి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ లో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్**

కూకట్ పల్లి, జూన్ 30 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ మంగళవారం బి ఎల్ ఓ రాధిక తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, "18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధులు, శ్రీనివాస్, సాగర్, నరేందర్ ప్రసాద్, రమణ, భాష, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త సోల్కర్ రెడ్డి

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తో కలిసి పార్టీ నాయకుడు సోల్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కమిటీల విస్తరణ, పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేసే కార్యాచరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ విస్తరణలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సూచించారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమిష్టి కృషి చేయాలని, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ రాబోయే ఎన్నికలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని ఆయన నాయకులకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా పనిచేయాలని కూడా సూచించారు. ఈ సందర్భంగా సోల్కర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ నాయకత్వం, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నాయకత్వంలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజాసేవ, కార్యకర్తల సమన్వయం, బూత్ స్థాయి విస్తరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణలో బీజేపీని మరింత బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతానని సోల్కర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలి: బొడ్డు ఓంప్రకాశ్



రాజేంద్రనగర్, జూన్ 30 (వార్త వేదిక సూర్య ) :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో నేడు ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణకు సంబం ధించిన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు ఓంప్రకాశ్ పాల్గొని, ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని, అవసరమైన మార్పులు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం దరఖాస్తుల గడువు జూలై 15 వరకు పొడిగింపు

రాజేంద్రనగర్ నగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద మైనారిటీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం -- స్ప్రింగ్ సీజన్ 2026కు దరఖాస్తుల గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే అభ్యర్థులు ఎంపిక చేసిన విదేశీ విశ్వవిద్యాలయాల్లో 2026 జనవరి 1 నుంచి 2026 జూన్ 30 మధ్య ప్రవేశం పొంది ఉండాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు 2026 జూలై 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు షష్.వశ్రీఖఅ-స్త్రుఖఝవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా స్వీకరించబడతాయని తెలిపారు. పథకం వివరాలు, అర్హతలు, దరఖాస్తు చేసుకోదగిన దేశాలు, విద్యార్హతలు, ఎంపిక విధానం తదితర పూర్తి సమాచారం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని వెల్లడించారు.

## భరత్ నగర్‌లో డ్రైనేజీ సమస్యపై మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తక్షణ స్పందన

**ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో పరిష్కరిస్తా: తూము శ్రావణ్ కుమార్**

కూకట్ పల్లి, జూన్ 30 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ భరత్ నగర్ కాలనీ వివేకానంద స్కూలు వీధిలో డ్రైనేజీ అవుట్ ఫ్లో సమస్య ఉందని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి వాటర్ వర్క్స్ అధికారులను పిలిపించి సమస్య తీవ్రతను వివరించారు. వర్షాకాలం కావడంతో కుండపోత వర్షం కురిస్తే ఆ ప్రాంతం మొత్తం జలమయం అవుతుందని, సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించి స్థానికులకు సమస్యను నుంచి ఉపశమనం కలిగించాలని వారికి సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన వాటర్ వర్క్స్ డి.జి.ఎం చంద్రశేఖర్ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుకారాం, శ్రీనివాస్, నర్సింహా పాల్గొన్నారు.

## ఏవీబీ పురం స్థానికుల సమస్యలను ప్రభుత్వ అధికారులు వెంటనే పరిష్కరించాలి

**జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్ పల్లి, జూన్ 30 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురం వాసుల పిలుపు మేరకు నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్ట్ ఎంఎల్ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కాలనీ వెల్లి ప్రెసిడెంట్ సింహాద్రి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రావు, స్థానికులు తో కలిసి కాలనీ లో తిరుగుతూ అక్కడ నివాసం ఉంటున్న వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఏవీబీ పురం లో మోరీలు నిత్యం పొంగుతున్నాయని, వర్షకాలం మరి ఎక్కువ సమస్యగా ఉందని, సుమారు వంద కుటుంబాలు నివాసం ఉంటున్న సెంట్ రిటా హై స్కూల్ వెనుక, రోడ్ నంబర్ - 11 లొ మంజీర, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం బాధాకరం అని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించి నివాసులకు ఊరట నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, శివశంకర్ కాలనీ ఆర్. వాసు,గోవింద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




## ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు - తీగుళ్ళ కిషోర్ గౌడ్

సికింద్రాబాద్, జూన్ 30(వార్త వేదిక సూర్య)

ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ యువకులు తీగుళ్ళ కిషోర్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ క్రియేటివ్ ఎంక్లైవ్, ఆశతుష్ అపార్ట్మెంట్ పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ పకడ్బందీగా ఎస్ఐఆర్ పత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఫారాలను పూర్తి వివరాలుతో నింపి తిరిగి బిఎల్ఓలకు అందజేయాలని కిషోర్ గౌడ్ సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైనా తప్పులు ఉంటే బిఎల్ఓ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అఖిల బిఆర్ఎస్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## లాలాపేట హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎస్ఐఆర్ డ్రైవ్ తనిఖీ

తెలంగాణస్టేట్ బ్యూరో, జూన్ 30, (వార్త వేదిక సూర్య)

లాలాపేట డివిజన్ లోని బూత్ నంబర్-95 పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బూత్ ఇంచార్జ్, బీఆర్ఎస్ యువజన విభాగం మాజి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ తో కలిసి మెట్టుగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఓటర్ల వివరాల నమోదు, ఇంటింటి సర్వే నిర్వహణ తీరును పరిశీలించి బీఎల్ఓ లు, బీఎల్ఏ లతో మాట్లాడారు. ఓటర్ల వివరాలను నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో బీఆర్ఎస్ యువజన నాయకుడు తీగుళ్ల కిషోర్ గౌడ్ కూడా పాల్గొని అధికారులతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని ఆయన సూచించారు. ప్రజలు కూడా తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలను సమర్పించి అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఓ లు, బిఎల్ఏ లు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్ టీఎస్ఎస్ఓ నూతన కమిటీ ఏర్పాటు

తెలంగాణస్టేట్ బ్యూరో, జూన్ 30, (వార్త వేదిక సూర్య)

బంజారాహిల్స్ ప్రాంతంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్-ఎస్ఓ) నూతన కమిటీని ఘనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం. లక్ష్మీనివాస్ పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ, టీఎస్ఎస్ఓ రాష్ట్రవ్యాప్త సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి ప్రాంతంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కమిటీలకు ఎన్నికైన ప్రతి ఒక్కరు సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాడాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ఎస్ఓను మరింత బలోపేతం చేయడమే మన ప్రధాన లక్ష్యమని, ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వాలు నమోదు చేయడం లక్ష్యంగా ప్రతి నాయకుడు, ప్రతి సభ్యుడు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం కోసం టీఎస్ఎస్ఓ ఉద్యమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## సంక్షేమ వసతి గృహ విద్యార్థుల పై ముఖ్యమంత్రి సవతి తల్లి ప్రేమ

### ఎస్ సి, ఎస్.టి, బి.సి సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందించాలి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య )




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు తాటికమ్మలపై అక్షరాలు రాస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగినది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంక్షేమ వసతి గృహ లలో ఉండే పేద మధ్య తరగతి విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు నోట్ పుస్తకాలు అందించకపోవడం చాలా బాధాకరం. రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 30 గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 5600 మంది గిరిజన విద్యార్థులు 45 ఎస్.సి వసతి గృహ ల్లో సుమారు 3500 మంది దళిత విద్యార్థులు, 25 బిసి వసతి గృహాల్లో సుమారు 3800 మంది వెనుకబడిన తరగతుల విద్యార్థులు వసతి పొందుతున్నారని వీరికి ఇప్పటివరకు బట్టలకు,నోట్ పుస్తకాలకు ఎలాంటి టెండర్లు పిలవకుండా. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠాలు చెపుతుంటే విద్యార్థులు నోటు పుస్తకాలు అందక అనేక ఇబ్బందులు పడుతూ. తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొచ్చి డబ్బులు పెట్టి నోటు పుస్తకాలు కొనుకుంటున్న పరిస్థితి నల్లగొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్రం లో వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందుకే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ , సాక్స్,షూ బెడ్ షీట్ తొమ్మిది రకాల వస్తువులతో రేవంత్ రెడ్డి కిట్టులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలో దాటుతున్నాయి ఆచరణ గడప దాటడం లేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రులు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్షణమే నోటు పుస్తకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్,పుట్ట సంపత్,బన్నీ,అజయ్,కల్పన, రాధిక, కళ్యాణి స్పందన శిరీష కావ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

### వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలి

### సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలి

### సహజ మరణానికి రూ.5 లక్షలకు పెంచాలి

### సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

కూకట్ పల్లి, జూన్ 30 (వార్త వేదిక సూర్య) :

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో లో కూకట్ పల్లి లో నిరసన అనంతరం కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి కీ సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ మూడు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12ను జూలై తేది: 22-07-2025న విడుదల చేసింది. జీఓ విడుదల చేసిన వెంటనే ట్రెయిల్ బ్లేజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారు. కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎసి సి హెల్త్ టెస్టులు చేస్తూ రూ.750 కోట్లకు పైగా ఆ సంస్థకు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులు దుబారా చేశారు. కేంద్ర చట్టం, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్సి సంస్థకు వందల కోట్లు కట్టబెట్టడం దుర్మార్గం అని అన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు




కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి పేద నిర్మాణ కార్మికుల నోట్లో మట్టిగొడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 28 లక్షల 50 వేల మంది ఉండగా, 16 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309/- ల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు రూ.346.36 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు. 2025 జూలై 24 నుండి ఇప్పటివరకు ఇన్సూరెన్స్ కంపెనీ వారు కార్మికులకు చెల్లించిన నష్టపరిహారాలు రూ.140 కోట్లు మాత్రమే. సుమారు రూ.200 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలకు మిగిల్చారు. బోర్డు నుండి డేటా ఇవ్వలేదని సాకు చూపి వేలాది మంది కార్మికులకు నష్టపరిహారాలు ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకొని వందల కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకున్నాయి. 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు. వివాహ కానుక, ప్రసూతి కానుక, హాస్పిటల్ ఖర్చులు, దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం, బోర్డు అధికారులు అనేక కారణాలు చూపి కార్మికులకు అందకుండా చేస్తున్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలకు నిధులు సకాలంలో విడుదల చేయకుండా, కొత్త సంక్షేమ పథకాలు పెట్టకుండా ప్రభుత్వం బోర్డు నిధులను దుబారా చేస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన రద్దు చెయ్యాలి కార్మికుల ను ఆదుకోవాలి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి, సహజ మరణ కార్మికులకు 5లక్ష లు వెల్ఫేర్ బోర్డు నుండి ఇవ్వాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో భవన నిర్మాణ సంఘం, కూకట్ పల్లి మండల కార్యదర్శి బి. రాములు, సమ్మయ్య, మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగించుకోవాలి



మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్, జూన్ 30 (వార్త వేదిక సూర్య)

ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగించుకోవాలి అని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం మగ్దుమ్ నగర్ లోని ఆయన నివాస కార్యాలయం వద్ద (జి ఎల్ ఆర్ ఏ ఇండియా) వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి డాక్టర్ల బృందం సమక్షంలో ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన స్వచ్ఛంద సంస్థ వారికి, మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కువ శాతం నిరుపేదల నివసించే ఇలాంటి బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం వలన ఎంతో మందికి ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ సభ్యులు, డాక్టర్ల బృందం మాట్లాడుతూ బిపి, షుగర్, టెస్టులతోపాటు వైరల్ ఫీవర్స్, దగ్గు జ్వరం, కీళ్ల నొప్పులు, గొంతు నొప్పి, తదితర రోగాలకు ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ డాక్టర్స్ బృందం, డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ సౌజన్య. స్నేహ, శివాని నాయకులు మాజీ అధ్యక్షులు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ, కొలుకుల జైహింద్, వేణు యాదవ్, పాపిరెడ్డి, సిహెచ్ దాసు, ప్రభాకర్, హనుమంతు, విట్టల్ గౌడ్, రాయి రాజేష్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, జై మల్లేష్, సబిత, ఉమారాణి, సతీష్ పాల్గొన్నారు.

# 50 శాతం సీలింగ్ దాటిన ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధం

### డా. అవ్వారు వేణు కుమార్

### మెరిట్‌కు ఉరివేసిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్.. అక్రమ సర్టిఫికెట్లపై న్యాయ విచారణ జరపాలి

రాజేంద్రనగర్, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :

సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ పరిమి తిని ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా బలహీన వర్గాలు)కు కల్పించిన 10 శాతం రిజర్వేషన్ దాటుతోందని, దీంతో మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి చేరి రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నాయని 42 శాతం బీసీ రిజర్వేషన్ పోరాట కమిటీ రాష్ట్ర సమన్వయకర్త డా. అవ్వారు వేణు కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా ఓపెన్ కేటగిరీలో అందుబాటులో ఉండే సీట్లు 10 శాతం మేర తగ్గిపోయాయని, అధిక మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మెరిట్ విద్యార్థులకు కూడా అవకాశాలు దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. "ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ మెరిట్‌ను హత్య చేస్తోంది" అని తీవ్రంగా ఆరోపించారు.బీసీలకు క్రీమీ లేయర్ నిబంధనలు అమలు చేస్తూ, వార్షిక ఆదాయం రూ.8 లక్షలు దాటితే రిజర్వేషన్ నిరాకరిస్తున్న ప్రభుత్వం, అదే ఆదాయ పరిమితి కలిగిన అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరిట రిజర్వేషన్ కల్పించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు. అంతేకాకుండా, కొందరు రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడి, డబ్బులు తీసుకుని కోటీశ్వరులు, భూస్వాములకు కూడా ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని ఆరోపించారు. "బెంజ్ కారులో తిరిగే వ్యక్తి కూడా ఈడబ్ల్యూఎస్ అవుతుంటే ఇదేనా సామాజిక న్యాయం?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుపై సిట్టింగ్ హైకోర్టు న్యాయ మూర్తితో న్యాయ విచారణ జరిపించి, అక్రమ ధ్రువీకరణ పత్రాలను రద్దు చేసి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా "సామాజిక న్యాయ సభలు" నిర్వహించి, వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డా. అవ్వారు వేణు కుమార్ హెచ్చరించారు.

## విద్యార్థులను పట్టించుకోని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు

### నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కళాశాలల బంద్ విజయవంతం

### బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్

నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య )

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలను బంద్ చేసి నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్‌కు సహకరించిన కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, ప్రజాసంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 8, 9 వల్ల విద్యార్థుల్లో తీవ్ర గందరగోళం నెలకొందని, ఆ జీవోలను వెంటనే రద్దు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి



చట్టబద్ధ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయకుండా గత 18 సంవత్సరాలుగా అమలులో ఉన్న విధానాన్నే కొనసాగించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే జూలై మొదటి వారంలో హైదరాబాద్‌లో ఐదు లక్షల మంది విద్యార్థులతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు సతీష్, విద్యార్థి సంఘం నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, అనంత నాగరాజు గౌడ్, గడగోజు విజయాచారి, నాగేష్, హరిప్రసాద్, కృష్ణ, మహేష్, శివ, మధు, మల్లేష్, నరేష్, పృథ్వీరాజ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఓ యువకుడు ఆత్మహత్య

బాలానగర్, జూన్ 30 (వార్త వేదిక సూర్య) :

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిజన బస్తీలో విషాదం చోటుచేసుకుంది. టేక్మాల్లా శ్రీకాంత్ (28) అనే యువకుడు మంగళవారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ నర్సింహా రాజు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ భార్య యామిని, నాలుగేళ్ల కుమారుడితో కలిసి నివాసం ఉంటున్నాడు. అతనికి మద్యం సేవించే అలవాటు ఉండటంతో తరచూ భార్య, కుటుంబ సభ్యులతో గొడవలు జరిగేవని తెలిపారు.

సోమవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన శ్రీకాంత్ భార్య, అత్తతో మరోసారి వాగ్వాదానికి దిగాడు. ప్రతిరోజూ మద్యం తాగి గొడవలు చేయొద్దని అత్త మందలించడంతో వివాదం మరింత పెరిగింది. దీంతో భార్య యామిని, అత్త ఆ రాత్రి పక్కింట్లో నిద్రించారు.

మంగళవారం ఉదయం సుమారు 6:30 గంటలకు ఇంటికి వెళ్లి చూడగా, శ్రీకాంత్ ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే స్థానికుల సహాయంతో అతడిని దించి ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

## పెండింగ్ అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు విడుదల చేయాలి మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జూన్ 30(వార్త వేదిక సూర్య)



సీతాఫల్మండి, చిలకలగూడ, ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి వివిధ అభివృద్ధి పనులపై సమగ్ర వినతిపత్రాన్ని కమిషనర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభివృద్ధి పనుల జాప్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, నాలాల పూడికతీత వంటి పనులను మరింత ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలని కోరారు. చిలకలగూడలోని వైకుంఠధామం (మోడల్ శ్మశానం) అభివృద్ధి,ఇందిరానగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం,ఎరుకల బస్తీ కమ్యూనిటీ హాల్ మిగిలిన పనుల పూర్తి,పర్సిగుట్ట ఎక్స్ రోడ్స్ నుంచి వారసిగూడ వరకు సీఆర్ఎంపీ రోడ్డు రీకార్పెటింగ్, అలాగే భవానీనగర్ నుంచి షాబాజ్‌గూడ వరకు ప్రధాన నాలా పూడికతీత పనులను అత్యవసరంగా చేపట్టాలని ఆమె లేఖలో విజ్ఞప్తి చేశారు. ప అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు మరియు నిధులు విడుదల చేయాలి అని కోరారు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలి అని డా. సామల హేమ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసే వరకు అధికారుల దృష్టికి తీసుకెళ్తూ నిరంతరం కృషి చేస్తానని డా. సామల హేమ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి కమిషనర్ జి.వి కర్ణన్ పాల్గొన్నారు

## గులాబీమయమైన మిడ్జిల్ మండల కేంద్రం

నాగర్ కర్నూల్ జూన్ 30 (వార్తా వేదిక సూర్య ):

జడ్చర్ల పర్యటనలో మాజీ మంత్రి హరీష్ రావుకు అడుగడుగునా ఘన స్వాగతం పలికిన జడ్చర్ల గులాబీ సైన్యం అనంతరం మిడ్జిల్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుడు మన్యం వెంకట్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆవిష్కరించిన మాజీ మంత్రులు హరీష్ రావు,డా.సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు రజినీ సాయి చంద్,వెంకటేశ్వర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమం

నాగర్ కర్నూల్ జూన్ 30 (వార్తా వేదిక సూర్య )

మహబూబ్ నగర్ జిల్లాలో గండీడ్ మండలం కోమిరెడ్డిపల్లి పల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సుధారాణి ఎస్ జి టి ఉపాధ్యాయురాలికి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో సన్మానం చేశారు టీఎస్ యుటిఎఫ్ రెండు మండలాల అధ్యక్ష కార్యదర్శులు,

మరియు స్థానిక మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్,టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మహమ్మదాబాద్ మండల శాఖల అధ్యక్షులు కార్యదర్శులు శేగ్గారి వెంకటయ్య, గంట శ్రీనివాస్, పగిడ్యాల్ బోరు కృష్ణయ్య సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ సహకార సంఘం వారోత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ జూన్ 30 (వార్తా వేదిక సూర్య):-




కొండమల్లేపల్లి రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "5 పంచవర్షాల సమృద్ధికి సహకార వారోత్సవాలు" కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి బలమైన వేదికలని, రైతులకు అవసరమైన సేవలు, రుణాలు, వ్యవసాయ ప్రోత్సాహకాలను సమర్థవంతంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. సహకార వ్యవస్థ మరింత బలోపేతం కావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు, సభ్యులు, రైతులు, సహకార సంఘం ప్రతినిధులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
01, జులై 2026
సంపుటి : 2 సంచిక : 42
Follow:

# ప్రభుత్వ పాఠశాలల కుదింపు యత్నాన్ని మానుకోవాలి

**ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**

**వి బి జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలి**

**ప్రభుత్వ విద్య వైద్య పరిరక్షణకై దశల వారి ఉద్యమాలు**

**కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు**

నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర ప్రభుత్వం 27 వేల ప్రభుత్వ పాఠశాలలను కుదించి కేవలం 4000 ప్రభుత్వ పాఠశాలలుగా ఏర్పాటు చేయాలని విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దురాలోచనను మానుకోవాలని, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కెవిపిఎస్ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం సమావేశానికి కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున నందిపాటి మనోహర్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల



ప్రభుత్వ దవాఖాన గ్రంథాలయం క్రీడా మైదానం ఉండడం ద్వారా పల్లెల్లో యువతరం సరైన మార్గంలో ప్రయాణిస్తారని కానీ గల్లి గల్లి కి బ్రాండ్ షాపులకు అనుమతిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల నెత్తి వేసే కుట్ర చేయడం ద్వారా దళితులు పేద విద్యార్థులకు విద్య నుండి దూరం చేయడమే అవుతుందని విమర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దురాలోచనను మానుకోవాలని శూద్రులు విద్యను అభ్యసించరాదనే మనుస్మృతి ఆదేశాలను రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నట్లు ఉందన్నారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడం ద్వారా తిరిగి వారందరిని పాతకాలంలో పాలేరు లాగా జీవించాలనే భూస్వామ్య ఆలోచన రాష్ట్రానికి నష్టం చేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతుందని, ఆ ఫీజులను నియంత్రించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ప్రభుత్వ కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సుమారు 23 వేల మంది భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని, ప్రభుత్వ బడ్జెట్ విడుదల కాకపోవటంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకురావడం ద్వారా విద్యార్థులు మానసిక ప్రశాంతత కోల్పోతున్నారని, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని, యాజమాన్యాలు పెండింగ్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నాయని చెప్పారు. నిధులు ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. తద్వారా విద్యార్థులను నానా రకాలుగా ప్రైవేటు యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. నిధులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి, విద్యార్థులు చదువులకు రక్షణ కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికితూట్లు పొడుస్తూ, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆర్థిక భారం మోపుతూ, తన బాధ్యత నుంచి తప్పుకుంటూ చట్టాన్ని నేరుగారిచే చర్యలకు వడిగట్టడమే కాకుండా వి బి జి రాంజీ బిల్లు పేరిట కూలీల పొట్టలు కొట్టే చర్యలకు వడిగడుతుందనే జూలై 1 నుండి దేశవ్యాప్తంగా అమలు కానున్న వివిజి రాంజీ బిల్లును వ్యతిరేకిస్తూ కూలీ రైతు కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళనలో కెవిపిఎస్ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష భాగస్వామిగా నిలుస్తుంది అన్నారు. రాబోయే రెండు నెలల కాలం పాటు ప్రభుత్వ విద్యా ప్రభుత్వ హాస్పిటల్లో సాధారణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పైన దశలవారీ అధ్యయన ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట గోపి, దుడ్డేల రామ్మూర్తి, మంద సంపత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పులి, తిప్పారపు సురేష్, దుర్గం దినకర్, బోట్ల శేఖర్, పులిజాల పరుశరాములు, పెద్దాపురం అశోక్, ఉప్పల మల్కయ్య, వివిధ జిల్లాల కార్యదర్శిలు అన్నం పట్ల కృష్ణ, డి. మోహన్, బి. సుబ్బారావు, డి. రమేష్, బోడ సామిల్, గంధం భగత్, విజయ్ కుమార్, మన్నెం మోహన్ రావు, రత్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 10,500 కోట్లను తక్షణమే విడుదల చేయాలి

**సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**

దేవరకొండ జూన్ 30 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి 100,500 కోట్ల స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు ఆర్డీవో పి పద్మప్రియ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సామాజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను స్కాలర్షిప్ 10,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని దీనివల్ల పేద విద్యార్థుల అయినటువంటి బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరమైనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం విద్యార్థుల పట్ల వివక్షత, మొండివైఖరి ప్రదర్శిస్తుంది. జీవో నెంబర్ 8, 9 తక్షణమే రద్దు చేసి పాత విధానంలో ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి పేద విద్యార్థులకు చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ చేయూత నివ్వాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేసి పేద విద్యార్థులకు కావలసినటువంటి పెండింగ్ బకాయిలు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు ,భీమగోనీ శివ గౌడ్, మునగాల గణేష్, దోమకొండ హరి, లౌడియా బాషా నాయక్ ,వసుకుల కృష్ణ యాదవ్, బొమ్మ శ్రీనివాస్ యాదవ్, జెల్లా వెంకట గౌడ్, గణేష్, విద్యార్థులు, కళాశాల యజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నల్గొండ టౌన్ జూన్ 30 వార్త వేదిక సూర్య




నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, రికార్డుల నిర్వహణను పటిష్టంగా ఉంచే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మంగళవారం మిర్యాలగూడ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేశారు

ఈ సందర్భంగా కార్యాలయంలోని గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, ఇతర కేసులకు సంబంధించిన దర్యాప్తు పత్రాలను సవివరంగా పరిశీలించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా కేసుల దర్యాప్తును నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

హత్యలు, దోపిడీలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు వంటి గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ, పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలను సమర్థంగా సేకరించి, నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని స్పష్టం చేశారు

అలాగే సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు కేసుల డిస్పోజల్ ఫాలోఅప్, వారెంట్ల అమలు, పెండింగ్ ప్రక్రియలపై కూడా సమీక్ష నిర్వహించి, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు


ప్రజలకు పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అందుబాటులో ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం సహించబోమని, ప్రజా భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

ఈ తనిఖీలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మందారం యాదయ్య విగ్రహాని ఆవిష్కరించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూన్ 30 (వార్త వేదిక సూర్య ):-



చింతపల్లి మండలం గొడుకొండ్ల (మాల్) గ్రామానికి చెందిన మందారం యాదయ్య విగ్రహాని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. యాదయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మల్లోజు జగన్, పులిరాజు గౌడ్,రామకృష్ణ, నిరంజన్ గౌడ్, జిట్ట జగదీష్, గ్యార పోచయ్య,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## నల్ల ఈశ్వరమ్మ మృతి చాల బాధాకరం : కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 30 (వార్తా వేదిక సూర్య ):-

చింతపల్లి మండల పరిధిలోని గట్రాంపాలెం కు చెందిన నల్ల రఘుమ రెడ్డి తల్లి నల్ల ఈశ్వరమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ వారి నివాసానికి వెళ్లి ఈశ్వరమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో క్రిష్ణ రెడ్డి, నసర్లపల్లి మాజీ సర్పంచ్ సుమతి రెడ్డి, మల్లారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ భరతయ్య, రాములు,భరత్ రెడ్డి,చిన్న క్రిష్ణ రెడ్డి,విజయ్, రమేష్, జక్కుల శ్రీను, జక్కుల లింగం తదితరులు

## అంజనేయ స్వామి ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

దేవరకొండ జూన్ 30 (వార్తా వేదిక సూర్య):-

చందంపేట మండలం ఉస్మాన్ కుంటా గ్రామ పంచాయతీ పరిధిలో నూతన నిర్మించిన ఆలయ శ్రీ అంజనేయ స్వామి ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం విచ్చేయాలని బీ ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఈ కార్యక్రమంలో ఉస్మాన్ కుంటా గ్రామస్థులు లోటవత్ బీమా నాయక్, కేతవత్ రమేష్, గుడి పూజారి లోటవత్ దాస్రు ,కేతావాత్ బూర , తదితరులు పాల్గొన్నారు

## వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

**- సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి**

**- సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలి**

నాంపల్లి జూన్ 30 (వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లి ఈరోజు నాంపల్లి తాసిల్దార్ కార్యాలయాల మందు ధర్నా లో సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ల సునీత

భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 750 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించే తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ధర్నా సందర్భంగా మద్దతు తెలుపుతూ ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం స్థానిక తాసిల్దార్ గారికి మెమోరన ఇవ్వడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం, ధోటి నరసింహ, వంగురి యాదయ్య, కే శ్రీకాంత్, జి సైదులు, పూదరి రమేష్, నాంపల్లి సైదులు, కొమ్ము హరికృష్ణ, కొమ్ము కొండల్, బాలు, మహేష్, రామకృష్ణ, జి శ్రీను కే.తాతయ్య, యాదయ్య బొల్లం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం

దేవరకొండ జూన్ 30 ( వార్త వేదిక సూర్య):-

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం సాయి కృప ఫంక్షన్ హాల్లో కొండమల్లేపల్లిలో దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ తోటపల్లి కిరణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది . ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు , గ్రామాల నుంచి కుమ్మర వృత్తిదారులు, సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరై సంఘం బలోపేతం, వృత్తిదారుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏరుకొండ వెంకటేశం మాట్లాడుతూ, కుమ్మర వృత్తి నేటి పరిస్థితుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, ప్రభుత్వ పరంగా ప్రత్యేక గుర్తింపు, ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాలు, మట్టి కుంటల పరిరక్షణ, ఆధునిక యంత్ర పరికరాల సబ్సిడీ, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కుమ్మర వృత్తికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అదేవిధంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ మాట్లాడుతూ సభ్యులందరూ ఐక్యంగా ఉండి వృత్తి పరిరక్షణ, హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కుమ్మర సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి గ్రామంలో సంఘాన్ని విస్తరించేందుకు కార్యాచరణ రూపొందించారు.

సభలో సంఘం బలోపేతానికి పలు కీలక తీర్మానాలు ఆమోదించడంతో పాటు, రాబోయే రోజుల్లో కుమ్మర వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిధులను



కలిసి వినతిపత్రాలు అందించాలని నిర్ణయించారు. సమావేశం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి సభ్యుడికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు నాగపూరి నాగేష్, ఎగిరిశెట్టి వీరయ్య, నిమ్మలూరి శ్రీనివాస్ , రంగారెడ్డి జిల్లా నాయకులు ఆడాల గణేష్, ఎగిరిశెట్టి బాలరాజు , లడ్డు నల్గొండ జిల్లా కన్వీనర్ రధరపు బిక్షపతి కో కన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు , జిల్లా నాయకులు కామిశెట్టి శ్రీనివాస్ ,నిదానం పెల్లి వెంకటస్వామి, కంచర్ల రాము చిట్టి మల్ల ఆంజనేయులు, బత్తుల కృష్ణయ్య , ఆమంచి వెంకన్న, జిల్లా మహిళా కన్వీనర్ ఎగిరిశెట్టి అనిత,సాగర్ నియోజకవర్గం కన్వీనర్ ఏ లిజాల వెంకన్న, మునుగోడు నియోజకవర్గం కన్వీనర్, సిలువేరు సత్తయ్య, నల్గొండ నియోజకవర్గం కన్వీనర్, నిమ్మన గోటి శాంప్రసాద్, జిల్లా నాయకులు, దేవరకొండ నియోజకవర్గ ప్రతినిధులు మరియు కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము గుడిపల్లి కన్వీనర్ గణపురం వెంకటేశ్వర్లు, దిండి బొడ్డుపల్లి లక్ష్మయ్య, గ్రామ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కుమ్మర వృత్తిదారులు పాల్గొన్నారు

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలి




**బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**

నల్గొండ టౌన్ జూన్ 30 వార్త వేదిక సూర్య

జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించనున్న "ఆపరేషన్ ముస్కాన్--శ××"పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం

జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టాలని సూచించారు

జూలై 1 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "ఆపరేషన్ ముస్కాన్--శ××" కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన ఉపాధిలోనైనా బాల కార్మికులుగా పనిచేయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. హోటళ్లు, టీ దుకాణాలు, గ్యారేజీలు, పరిశ్రమలు, వర్క్షాప్లు, నిర్మాణ పనులు, వ్యవసాయ క్షేత్రాలు, గృహ పనులు, వ్యాపార సంస్థలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు ఉన్నారనే సమాచారం వచ్చిన వెంటనే సంయుక్త బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

తనిఖీలలో గుర్తించిన బాల కార్మికులను వెంటనే రక్షించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, అవసరమైతే ప్రభుత్వ సంరక్షణ గృహాలకు తరలించడం, వారి విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు

తల్లిదండ్రులు తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం పిల్లలను చదువు మాన్పించి పనులకు పంపించడం ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేయవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రతి బాలుడికి విద్య హక్కు ఉందని, చిన్నారులను విద్యకు దూరం చేసి పనులకు వినియోగించే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు

ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో పోలీసు శాఖతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, స్వచ్ఛంద సంస్థలు తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి బాలల రక్షణకు కట్టుబడి పనిచేయాలని కోరారు

జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు, బలవంతంగా పని చేయిస్తున్న చిన్నారులు, భిక్షాటన చేస్తున్న పిల్లలు, ఆశ్రయం అవసరమైన బాలలు, తప్పిపోయిన వీధి బాలలు లేదా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్లైన్ లేదా డయల్--100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు తక్షణమే స్పందించి అవసరమైన సహాయ చర్యలు చేపడతామని తెలిపారు


జిల్లాలో ఒక్క బాలుడు కూడా బాల కార్మికుడిగా మారకుండా చూడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డిఎస్పీ రవి కుమార్,జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ కృష్ణయ్య, ఏహెచ్టీయూ ఎస్సై అంజలి, ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్పి నాయకుడు జన్మదిన వేడుకలు

దేవరకొండ జూన్ 30 (వార్తా వేదిక సూర్య):-

తెలంగాణ రాజాధికార పార్టీ నాయకులు ఆవుల సైదులు యాదవ్ జన్మదిన సందర్భంగా నల్గొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్పి నాయకుడు సైదులు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తూ తీన్మార్ మల్లన్న అడుగుజాడల్లో నడుస్తూ బీసీ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీలలో చైతన్యం రావాలని ఆయన అన్నారు. అడుక్కుంటే రాజ్యం రాదని కొట్టి గుంజుకోవాలని మనం ఎంతో మన మాట అంతా అని నినాదంతో ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు నా జన్మదిన



వేడుకలు సందర్భంగా ఇంత ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులకు, మిత్రులకు,అన్నివేళల అండగా ఉంటానని ఆపద అంటే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని బహుజన అందరికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండలు యాదవ్ అజయ్, ముత్యాలు, పేర్ల సైదులు జానీ కొండల్ అంజయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘనంగా సన్మానం

**నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య ) :** జిల్లా పోలీసు శాఖ లో సుమారు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎ.ఎస్.ఐ లు చంద్రమోహన్, పండరయ్య, హెడ్ కానిస్టేబుళ్లు రమేష్, జానీ పాషా, కానిస్టేబుల్ నజీరుద్దీన్‌లకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పదవీ విరమణ పొందిన సిబ్బందిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం అనేది ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అత్యంత బాధ్యతాయుతమైన సేవా రంగమని పేర్కొన్నారు. ఇలాంటి బాధ్యతాయుతమైన పోలీసు శాఖలో దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఎలాంటి మచ్చ లేకుండా, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం ఎంతో గర్వించదగిన విషయమన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపన, విధి నిర్వహణలో నిజాయితీ, సహచరులతో సమన్వయం, ఉన్నతాధికారుల ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి విలువలను తమ ఉద్యోగ జీవితంలో పాటించిన ఈ అధికారులు, సిబ్బంది యువ పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. వారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా, ఆరోగ్యంగా, ఆనందంగా గడిపే కొత్త జీవితానికి నాంది అని పేర్కొన్నారు. భవిష్యత్ జీవితంలో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, వారి సేవలకు జిల్లా పోలీసు శాఖ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎ.ఎస్.ఐలు చంద్రమోహన్, పాండరయ్య, హెడ్ కానిస్టేబుళ్లు రమేష్, జానీ పాషా, కానిస్టేబుల్ నజీరుద్దీన్‌లను ఘనంగా




సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఓ శివ ప్రసాద్,ఆర్.ఐ సంతోష్,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి ఘనంగా వీడ్కోలు పలికి, వారి భావి జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.




# అంజయ్య సేవలు అభినందనీయం

**ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య )** నకిరేకల్ మండల మార్కెట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందిన యాసారపు అంజయ్య ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..“ప్రభుత్వ సేవలో ఎన్నో సంవత్సరాలు నిబద్ధతతో, నిజాయితీగా విధులు నిర్వహించిన అంజయ్య సేవలు అభినందనీయం. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు.

# ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి బి.ఎల్.ఏ లు సమన్వయంతో పనిచేయాలి

**ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య )** నకిరేకల్ పట్టణం లోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా బి.ఎల్.ఎ లతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..“ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి బి.ఎల్.ఏ లు సమన్వయంతో పనిచేయాలి. ఓటరు జాబితా పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయించేందుకు కృషి చేయాలి. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలి” అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బి.ఎల్.ఏ లు పాల్గన్నారు.

# పనకబండ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి



**మోత్కూరు, జూన్ 30 ( వార్తా వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామంలో ఓపెన్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్, వీధిలైట్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఓపెన్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ , వీధిలైట్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆయా సమస్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లోతుకుంట అనిల్ కుమార్ ,నల్లబోగుల వెంకన్న, బత్తిని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసిపి మధుసూదన్ రెడ్డిని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**వలిగొండ: జూన్ 30 (వార్తా వేదిక సూర్య) :** చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ మంగళవారం చౌటుప్పల్ లోని ఆయన కార్యాలయంలో మర్యదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏసిపి మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా నిరంతరం కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా వారన్నారు.

# నివాళులర్పించిన సర్పంచ్ గర్దాసు విక్రమ్



**వలిగొండ: జూన్ 30 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండలం టేకుల సోమరం గ్రామం 12వ వార్డు వడ్లకొండ మల్లేశం బామ్మర్ది మరణించి నెల రోజులు కాకముందే వారి కుమారుడు టేకులసోమరం గ్రామానికి చెందిన బొల్లారం గణేష్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇంద్ర పాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రమ్ వారి మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారిని ఓదార్చారు. అలాగే రెడ్లరేపాక లో కొమ్మగోని రాములు మేనత్త బంధారపు లక్ష్మమ్మ చనిపోగా వారికీ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాని ఓదార్చారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జంగయ్య మాజీ ఉపసర్పంచ్,మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు,కూలీలు,కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజల సిద్ధం కావాలి

**- జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పిలుపు**

**వలిగొండ, జూన్ 30 (వార్తా వేదిక సూర్య) :** రైతులు కూలీలు కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దదించేందుకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు స్థానిక సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఒకవైపు కూలీలు మరొకవైపు రైతులు కార్మికుల హక్కులను కాలరాస్తుందని కార్మికులకు కనీస వేతనాల్ని కల్పించేందుకు చట్టాన్ని అమలు చేసే విషయంలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో, వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేసి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించే విషయంలో ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దతించేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన అన్నారు దేశంలో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ కార్పొరేట్ అధిపతుల చేతుల్లో ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా పెడుతుందని దీని ద్వారా ఉద్యోగాలు కల్పన కాకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు పేదలు నిరుపేదలు మధ్యతరగతి ప్రజలు కనీసం మూడు పూటలా తిండి తినలేని పరిస్థితులు దేశంలో దాపురించా యని ఉన్నవాడు ఉన్నవాడిగా పేదవాడు మరింత పేదవాడిగా తయారవుతున్న పరిస్థితి ఈ 12 ఏళ్ల కాలంలో పెద్ద ఎత్తున దేశం చవిచూస్తుందన్నారు దేశంలో ఉచిత విద్య వైద్యం అందించే విషయంలో ప్రభుత్వం విఫలమైందని విద్యా వైద్యాన్ని ప్రైవేటు కార్పొరేటు అధిపతుల చేతుల్లో పెట్టి వారు ప్రజల్ని దోచుకు తినేందుకు అవకాశాలు కల్పిస్తుందన్నారు పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా వైద్యం సక్రమంగా అందే పరిస్థితులు లేవని ఇది ఈ దేశంలో పాలకులు సాధించిన అభివృద్ధి అని ఎద్దేవా చేశారు ప్రజా సమస్యలు పరిష్కారం చేయలేని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని పాలకులు ఉన్నా లేనట్టేనని వారు గద్ద దిగిపోవాల్సిన అవసరం ఉందన్నారు ఆ రకంగా ప్రజలు చైతన్యవంతమై పాలకుల కపటనీతిని అర్థం చేసుకొని తిరగబడేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ప్రజా పోరాటాల్లో సిపిఎం ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని పాలకులను గద్దె దించేందుకు ప్రజలతో కలిసి పోరాడుతామని అన్నారు . సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూ దేశ పార్లమెంట్లో 543 మంది పార్లమెంటు సభ్యుల్లో కమ్యూనిస్టులు తప్ప మిగతా వారంతా 100 వేల కోట్ల అధిపతులుగా ఉన్నారని వారంతా పేదల కోసం ఆలోచించకుండా కార్పొరేట్లు పెట్టుబడి దారుల కోసం ఆలోచిస్తూ వారి కోసం చట్టాలను ముందుకు తీసుకొస్తున్నారని విమర్శి ంచారు వీటిని ప్రజలు అర్థం చేసుకోనం తకాలం పాలకులు ప్రజలను పట్టిపీడిస్తూనే ఉంటారని పాలకుల విధానాలపై ప్రజలు తిరగబడేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో 14 కోట్ల మంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని దేశంలో ఏ పరీక్ష జరిగిన అవి లీకేజీలే జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని ఇది పాలకుల యొక్క పాలనకు నిదర్శనం అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో




అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల హామీలను ఇచ్చి వాటిని అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే ఇచ్చిన హామీల అమలకై కార్యచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు తెలంగాణ నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలను గెలిపిస్తే వాళ్లు తెలంగాణకు తీసుకొచ్చింది గుండుసున్న మాత్రమేనని వారి వల్ల తెలంగాణ ప్రాంతానికి ఒరిగిందేమి లేదన్నారు ప్రజలు వీటన్నిటిని అర్థం చేసుకొని కేంద్ర బిజెపి మరియు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో వీర తెలంగాణ వీధి నాటకం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వందలాది మంది ప్రజలు పాల్గొని వీక్షించారు . ఈ బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి,గడ్డం వెంకటేశం, బొడ్డుపల్లి వెంకటేశం, పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,కవిడే సురేష్,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొండే కిష్టయ్య, పైన ఉపేందర్ రెడ్డి, మంగ బాలయ్య, చెరుకు జంగయ్య, స్థానిక వార్డు మెంబర్ సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ, దేశపాక నవనీత, పైళ్ల సరిత, పోలేపల్లి హమీద, కాటేపల్లి వనజ, నాయకులు గుర్రం బాల్రెడ్డి,గుర్రం సత్తిరెడ్డి, పోలేపల్లి ఉప్పలయ్య, కాటేపల్లి పాండు,మంగ పాండు, కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి,జెట్ట యాదగిరి, మంగ నరసింహ,ఈతాప నగేష్, బోదాసు సోములు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై కుల వివక్ష .చూపిస్తే కఠిన చర్యలు

**మోత్కూరు, జూన్ 30 ( వార్త వేదిక సూర్య.):** నేటి సమాజంలో అందరూ సమానమేనని దళితులపై కుల వివక్ష చూపిస్తే కఠినమైన చర్యలు తప్పవని తహశీల్దార్ పి.జ్యోతి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని తప్పకుండా గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం జరిగింది. సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలపై ఎస్సీ ఎస్టీలు అవగాహన పెంచుకొని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, పి హెచ్ సి డాక్టర్ నిరోషా, సర్పంచ్ గుండు యాదగిరి,




హెచ్ డబ్ల్యు ఓ రాజాలు భాయి,, ఆర్ ఐ ఇంద్ర కుమార్, జిపిఓ ఎల్లయ్య, అంగన్ వాడి ఆశ వం-ర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం జులై 1, 2026
సంపుటి : 2, సంచిక : 42
Follow:




## పాల సంఘం చైర్మన్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట,జూన్ 30 (వార్త వేదిక సూర్య) :** మంగళవారం రోజున రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీల చెన్నకేశవులను దుబ్బాక పాల సంఘం చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను బిఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు, నాయకులు ఆవుల శ్రీధర్,గుండాల శేఖర్, సింగారపు రమేష్ ,వరికుప్పల పెద్ద మైసయ్య, శాంతి కుమార్,యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బారాస నాయకుడుకి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పరామర్శ



**మోత్కూరు, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ):** గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని నాగోల్ లో పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ను మంగళవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదారి కిషోర్ కుమార్ పరామర్శించారు. అనంతరం మహేంద్రనాథ్ చికిత్స పొందుతున్న ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**మోత్కూరు, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం భక్తుల శ్రేణుల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు. ముప్ప వెంకట్ రెడ్డి, గూండా మల్లేశం, ఉపాధ్యక్షులు ఏలే ఉప్పలయ్య, కోశాధికారి అమనగంటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- మంత్రి క్యాంప్ ఆఫీసులో వినతి**



**నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య ) :** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ఎం డి సలీం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్ద గడియారం సెంటర్ లోని నల్లగొండ జిల్లా మంత్రి క్యాంపు కార్యాలయంలో ని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 వేతనం ఇవ్వాలని కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు పక్కా ఇళ్లు, ఇళ్ల స్థలాలు పెండింగ్ లో ఉన్న పిఎఫ్ వెంటనే చెల్లించాలని కోరారు. నల్లగొండ మున్సిపాలిటీలో 110 మంది డ్రైవర్లకు అనుమతి తెచ్చి సెమీస్కిల్లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఇష్టారాజ్యంగా తొలగించడం, పీఎఫ్ చెల్లించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా జూలై నెల చివరి వారం లో సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.


ఈ కార్యక్రమం లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పట్టణ సహాయ కార్యదర్శి పందుల లింగయ్య, గండమల్ల సుజాత, గాదరి యాదమ్మ, గాదరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నారాయణ విద్యాసంస్థలో అక్రమంగా పుస్తకాల విక్రయం

- పుస్తకాలు నిల్వ ఉంచిన గదిని సీజ్ చేసిన అధికారులు
- ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి
- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ



**నల్లగొండ బ్యూరో, జూన్ 30 (వార్తా వేదిక సూర్య ) :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని నారాయణ విద్యాసంస్థలో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని విక్రయిస్తున్న విషయాన్ని గుర్తించి ఆందోళన చేపట్టారు. ఇఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు రవీందర్ మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి పేద, మధ్యతరగతి కుటుంబాలను తీవ్రంగా దోచుకుంటున్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులను బయట పుస్తకాలు కొనుగోలు చేయనివ్వకుండా, యాజమాన్యమే నిర్ణయించిన పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీని అధిక ధరలకు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పష్టమైన



మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాయని అన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో ఫీజులతో పాటు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, షూస్, బెల్ట్, టై తదితర వస్తువులను ఒకే చోట కొనుగోలు చేయాలని బలవంతం చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ అక్రమాలపై డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుమారు గంటపాటు ఆందోళన నిర్వహించగా, స్పందించిన విద్యాశాఖ అధికారులు ఎంఈఓ కార్యాలయం ఆధ్వర్యం లో విద్యాసంస్థలో పుస్తకాలు నిల్వ ఉంచిన గదిని సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యాసంస్థలను ప్రభుత్వం కట్టడి చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు కొనసాగితే డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నకిరేకల్ డివిజన్ అధ్యక్షులు అరూరి ప్రణీత్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి నరేష్, కన్నబోయిన వీరేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు చింత శివప్రసాద్, మాధగోని సంజయ్, బొడ్డుపల్లి శశి కుమార్, విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాకర్ రెడ్డి సేవలు అభినందనీయం..

**- ఎంఈఓ సత్యనారాయణ**



**మోత్కూరు, జూన్ 30 ( వార్త వేదిక సూర్య ):** ఉపాధ్యాయుల వృత్తి లో నిబద్ధతతో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే కాకుండా పాఠశాల బలోపేతానికి నిరంతరం కృషి చేసిన యెరెడ్ల కమలాకర్ రెడ్డి సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి తంగళ్ళపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి ఉద్యోగ విరమణ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుమారు 30 ఏళ్ల పైగా కమలాకర్ రెడ్డి ఎక్కడ పని చేసిన విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలను పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం మాట్లాడుతూ కమలాకర్ రెడ్డి సకల కళ వల్లభడని , విన్నత బోధనకు ఆయన పెట్టింది పేరని కమలాకర్ రెడ్డి లాంటి ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం పదవీరమణ చేసిన కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే కాకుండా ,పాలడుగు పాఠశాలను అభివృద్ధి ధ్యేయంగా పనిచేశానన్నారు. తన సేవా కార్యక్రమాలకు ఈ ప్రాంత సర్పంచులు, అధికారులు సంపూర్ణంగా సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంతటి భగవంత్ ,ఏ ఏ పీ సి చైర్మన్ ఎం.శైలజ ,మర్రిగూడ, మునుగోడు, చౌటుప్పల్, ఎంఈఓలు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేజీబీవిలో గుడ్ హెల్త్ వెల్ బీయింగ్ పై అవగాహన



**మోత్కూరు/ అడ్డగూడూరు జూన్ 30 ( వార్త వేదిక సూర్య ) :** విద్యార్థులు ప్రతిరోజు సమతుల్య ఆహారం తీసుకోవడం చేతులు శుభ్రంగా కడుక్కోవడం ఏలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని స్కోప్ సంస్థ ఉమ్మడి మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య కోరారు. మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని కంచనపల్లి గ్రామంలో ఉన్నటువంటి కస్తూర్బా బాలికల విద్యాలయంలో స్కోప్,యూని సెఫ్, మహిత చైల్డ్ రైట్స్ ఫర్ అలయన్స్ ప్రాజెక్ట్ లో బాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులు ఎదుగుతున్న కౌమార దశలో వచ్చే మార్పులు, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత మానసిక ఆరోగ్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు వి.మహేశ్వరి , విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**